# గురుపీఠం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠోత్సవం




**శివ్వంపేట, జూన్ 5 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోనూతనంగా నిర్మించిన గురు పీఠంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల లోభాగంగా మూడవ రోజు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోనిజిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య గవ్యాంతపూజలు, మార్జనలు, వాస్తు పూజ, వాస్తు హోమము, వాస్తు బలి పర్యగ్నికరణ, గ్రామ ప్రదక్షిణ, లక్ష గోధారణ, జలాధివాసము, క్షీరాధివాసము, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము. ధాన్యాధివాసము, శాంతి కుంభ స్థాపనలు, శాలార్చన, మంటపార్చన, మూర్తిహోమ, శాంతిహోమ, దిశాహోమ, అంగ ప్రత్యంగ హోమములు, వస్త్రాధివాసము , పాలాదివాసము, హారతి మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు వేద పండితుల మధ్య మూడవ రోజు పూజకార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దత్తస్వరూపులు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం, విశ్వనగరం, గుంటూరు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ సాయి బాబ దేవాలయమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు గురు పీఠం ట్రస్ట్ సభ్యుల సహకారంతో దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ తూప్రాన్ సీఐ రంగ క్రిష్ణ శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి శివ్వంపేట ఎమ్మార్వో కమలాద్రి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్తా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకని సుదర్శన్ గౌడ్ శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రమాదేవి సూర్యం కుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజా రమణ గౌడ్ పబ్బ మహేష్ గుప్తా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు , డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , మాధవ రెడ్డి గంగాధర్ , మారెళ్ళ మోహన్రావు నోముల హనుమాన్, బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్ రాజ్యం బిక్షపతి, కొడకంచి శ్రీనివాస్ గౌడ్ చిట్కుల్ మైపాల్ రెడ్డి బల్కంపేట భాస్కర్ శాస్త్రుల వామన్ శర్మ ,వేద పండితులు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన పదవిని బాధ్యతగా చేపట్టాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మనోహరాబాద్, జూన్ 5 (సిరి న్యూస్) :** మండల కమిటీలో ఇచ్చిన పదవిని బాధ్యతగా చేపట్టి బిజెపి పార్టీ అభివృద్ధికి, పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గురువారం మనోహరాబాద్ బిజెపి మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కాళ్లకల్ గ్రామానికి చెందిన కరాటే మల్లేష్ ముదిరాజ్ కు మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరాటే మల్లేష్ ముదిరాజ్ గురువారం మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇచ్చిన పదవిని బాధ్యతగా చేపట్టాలని ఎంపీ తనకు సూచించినట్లు ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ఇచ్చిన పదవికి బాధ్యతగా తన వంతు కృషి చేస్తానని మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

- ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- ఇంటింటి సర్వే ద్వారా
- విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో
- నమోదు చేసేందుకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ కలెక్టట్, జూన్ 5, (సిరి న్యూస్) :** సమాజంలో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాల్లో బడిబాట కార్యక్రమం పై నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రేపు అనగా శుక్రవారం నుండి బడిబాట కార్యక్రమంపై పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఈ గ్రామసభలో పాలు పంచుకునేలా చూడాలన్నారు. ప్రతి, బాల, బాలికలు పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలని ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో విద్యార్టుల డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడీబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో మరుగుదొడ్లు వినియోగంలో ఉండాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికలపై శ్రద్ధ వహిస్తూ చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జూన్ 06న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 07 ఇంటింటికి బడిబాట, జూన్ 11 న పాఠశాలకు సంబంధించిన వారితో సమావేశం నిర్వహించి విద్యార్థులందరినీ చేర్చుకోవాలి, 12 తేదీన పాఠశాలల ప్రారంభం చాలా గొప్పగా నిర్వహించాలన్నారు. ఈ నెల 13 నుండి 15 వ తేదీ వరకూ ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. జూన్ 16న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని, జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యా బోధన ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



